


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 136 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :136 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 136 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :136 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

**మహిళా కానిస్టేబుల్ జయశాంతికి మంత్రి అనిత అభినందనలు**

- విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి
- జయశాంతి చర్య పోలీసులపై ప్రజల నమ్మకాన్ని పెంచిందన్న అనిత
- త్వరలో కలుద్దామని కానిస్టేబుల్‌కు హామీ ఇచ్చిన హోంమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల

- మిగతా 7లో...

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

- దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ
- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొ కటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రా మికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానిం చారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ – ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని,

- మిగతా 7లో...





## ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను.. ట్రంప్ తాజా వార్నింగ్

- అమెరికా శాంతి మండలిలో చేరబోనన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్
- తన ఆహ్వానాన్ని తిరస్కరించడంపై ట్రంప్ సీరియస్
- ఫ్రాన్స్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే షాంపేన్, వైన్ లపై భారీ సుంకాలు

- మిగతా 7లో...



## ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

**ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్**

- ర్యాన్‌ఎయిర్ సీఈఓతో మాటల యుద్ధం తర్వాత మస్క్ సంచలన పోల్
- ఎయిర్‌లైన్స్‌ను కొనుగోలు చేయాలా అని ఎక్స్‌లో యూజర్ల అభిప్రాయ సేకరణ
- విమానాల్లో స్టార్‌లింక్ వైఫై ఏర్పాటుపై వివాదంతో మొదలైన గొడవ
- కొనుగోలుకు అనుకూలంగా 76 శాతానికి పైగా యూజర్ల ఓటు
- ఒకరినొకరు 'ఇడియట్' అంటూ దూషించుకున్న ఇద్దరు సీఈఓలు

- మిగతా 7లో...

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని

- మిగతా 7లో...



## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..


**తమిళనాడులో మరో వివాదం**

- సీఎం స్టాలిన్ వర్సెస్ గవర్నర్ ఆర్.ఎన్.రవి
- అసెంబ్లీలో జాతీయ గీతం ఆలపించలేదని ఆరోపించిన గవర్నర్
- తాను కోరినా స్పీకర్ వినిపించుకోలేదని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడు అసెంబ్లీలో మరో వివాదం రేగింది. అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ

- మిగతా 7లో...



## వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా అని సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్ర శ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించా లనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను

- మిగతా 7లో...

## నేల విషతుల్యమవుతోంది

- సేంద్రియ వ్యవసాయంపై సదస్సులో పాల్గొన్న నారాయణ, చిన్న జీయర్ స్వామి
- ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ
- అత్యాశ వల్ల ప్రకృతి నాశనం అవుతోందన్న జీయర్ స్వామి

**పెన్ పవర్ డెస్క్:**నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం

- మిగతా 7లో...



## క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు



- సంక్రాంతి పండుగను అడ్డంపెట్టుకుని విచ్చలవిడిగా వ్యవహరించారన్న కల్యాణి
- మహిళలు బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడారని ఆరోపణ
- ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని మండిపాటు

- మిగతా 7లో...

# ప్రకాశం కలెక్టరుకు ప్రత్యేక అవార్డు

**– ఓటర్ల జాబితా మ్యాపింగులో పనితీరుకు గుర్తింపు**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 20**
ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ (ఎస్.ఐ.ఆర్)–2026లో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు ప్రత్యేక అవార్డు దక్కింది. ఓటర్ల మ్యాపింగ్ లో సాధించిన పురోగతికిగాను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్ –2025కు ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం తెలిపింది. 2002 ఎస్.ఐ.ఆర్. డేటాతో 2026 ఎస్.ఐ.ఆర్. డేటాను సరిపోల్చటంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం – ప్రకాశం




# ప్రభుత్వ మందులు మంటల పాలు

## వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ప్రజల విమర్శలు



**పొదిలి, పెన్ పవర్, జనవరి 20**
పేదలకు అందాల్సిన ప్రభుత్వ మందులు మంటల్లో ఖాళీ బూడిద అయ్యాయి. ఈ సంఘటన మర్రిపూడి మండలం కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగింది. పేదలకు ప్రభుత్వపరంగా వైద్య సౌకర్యాలు అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అవసరమైన మందులను సరఫరా చేస్తున్నప్పటికీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అవి పేదలకు అందడం లేదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు, సిబ్బంది పనితీరును చెప్పుకోవచ్చు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యశాఖ అధికారులు సిబ్బంది నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తుండటం వల్ల పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వ ఆశయం నీరు కారిపోతోంది. కాలం చెల్లిన మందుల పేరుతో ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ మందులను మంటల్లో వేసి బూడిద చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోని అక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులు సిబ్బంది సక్రమంగా పనిచేసే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి

## –శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కందుకూరు పెన్ పవర్, జనవరి 20:**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వాసవి అమ్మవారికి అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం తరఫున గత సంవత్సరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి అధికారికంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి జిల్లాల్లో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ఇది శుభ సూచికమని అన్నారు. అమరావతిలో అమరజీవి స్మృతి వనానికి 7 ఎకరాలు స్థలాన్ని కేటాయించి, అందులో 58 అడుగుల అమర జీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం అమరజీవిని గౌరవించుకోవడమేనని అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, కూటమి ప్రభుత్వానికి ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఆలయం ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆలయ కమిటీ, ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, చిన్న అల్లూరయ్య, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల మధు, మురారిశెట్టి వెంకటేష్ దేసు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో...






**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 20**
పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లి గ్రామ సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి మరియదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సేవల పురోగతిపై సిబ్బందితో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయంలో పారిశుధ్య నిర్వహణ, కార్యాలయ శుభ్రత, సిబ్బంది పనితీరు, ప్రజలతో వారి ప్రవర్తన తీరును ఎంపీడీవో పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, స్నేహపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే డీ సీ బి, జీ ఎస్ డబ్ల్యు ఎస్, యు వై ఎఫ్ ఎస్ సర్వేలు, ఈ–కేవైసీ, ఎంబియు తదితర ప్రభుత్వ పథకాల అమలుపై సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. సిబ్బంది పని తీరు ఆశించిన స్థాయిలో ఉండాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను సాధించాలని స్ట్రిక్ట్ సూచనలు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రతి పథకం గ్రామస్థులకు పూర్తిగా చేరేలా ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్?లైన్ చెల్లింపుల విధానం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, గ్రామాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు. గ్రామస్తులు ఈ సదుపాయా లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గోకుల్ షెడ్‌ను ఎంపీడీవో మరియదాస్ పరిశీలించారు. పశుపోషణకు సంబంధించి ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ కార్య క్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని, పశువులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం.. పెన్ పవర్ దినపత్రిక లక్ష్యం

*క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం పెన్ పవర్ తో తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి*




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**
నిబద్ధత, విలువలు, ప్రజాపక్ష ధోరణితో పనిచేయడమే పెన్ పవర్ దినపత్రిక ప్రత్యేకతని గిద్దలూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ముత్తుముల సోదరులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి పెన్ పవర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కొద్ది సేపు పెన్ పవర్ రిపోర్టర్ తో మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పెన్ పవర్ పత్రిక పరిష్కరిస్తుందన్నారు. వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజల వైపు నిలబడాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి అక్షరం ప్రజల కోసం ఈ దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకు వినిపిస్తుందని పేర్కొన్నారు. నిజాన్నినిర్భయంగా వెలికి తీయడంలో ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. వార్తలు ప్రచారమే కాసుకుండా ,ప్రజాల తరుపున ప్రశ్నించే శక్తివంతమైన ఆయుదం పెన్ పవర్ అన్నారు. జర్నలిస్టులు నిజమైన సమాచారం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం లో జర్నలిస్టులు ముందుడాలని, సమాజ మార్పుకు జర్నలిస్టులు మార్గదర్శకులని, పేర్కొంటూ, ప్రశ్నించే హాక్కు ఉందని వ్యక్తి గత విమర్శలకు దూరంగాఉండాలని సూచించారు. పవర్ అంటే పెన్ పవర్ దేనన్నారు .వివాదాలకు దూరంగా తనదైన శైలిలో వార్తలు అందిస్తున్నది పెన్ పవర్ అన్నారు.

# నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌కు శుభాకాంక్షలు బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**
గిద్దలూరు పట్టణము లో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు బిజెపి నాయకులు ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ బీజేపీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా జాతీయ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబిన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ ప్రకాశము జిల్లా, మార్కాపురం జిల్లా, గిద్దలూరు అసెంబ్లీ, గిద్దలూరు పట్టణ బీజేపీ నాయకులు అందరి తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ నాలుగు పర్యాయాలు బీహార్ రాష్ట్రము నుండి ఎం ఎల్ ఎ భారతీయ జనతా పార్టీ తరుపున గెలుపొందడం జరిగిందని , రాంచి లో జన్మించారని, బీహార్ రాష్ట్రము బి జె వై ఎం అధ్యక్షులు గా పనిచేశారని, ఈ దేశానికి భారతీయ జనతా పార్టీ 12 వ అధ్యక్షులు గా అతి చిన్న వయసులో పదవి బాధ్యతలు చేపట్టడం భవిష్యత్తు లో పార్టీ మరింతంగా అభివృద్ధికి సూచికన్నారు. కాకుండా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కి ప్రతి నాయకుడు, కార్యకర్తలు లు కృషి చేస్తామనితెలియ జేశారు . ఈ కార్యక్రమం లో మాజీ ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పురీ శ్రీనివాసులు, రాజగోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరావు,రంగ స్వామి దేవస్థానం బోర్డు మెంబెర్ కొప్పుల నర సింహులు, జిల్లా ఒ బి సి మోర్చా కార్య వర్గ సభ్యులు వీర చక్రం, జనార్దన్, కోటి రెడ్డి పాల్గొన్నారు.

# దామచర్ల జనార్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, జనవరి 20:**
ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా నాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామచర్ల జనార్ధన్ భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయ రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కు జిల్లా టిడిపి నాయకుడు సోమినేని రవీంద్ర, గుర్రం మాల్యాద్రి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**

శ్రీశైలం మల్లిఖార్జున స్వామి ని దర్శించుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తోపాటు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . దేవస్థానం అర్చకులు శేషవస్త్రం బహుకరించి వేదాశీస్సులు అందజేసి తీర్ధ ప్రాసాదల నొసంగారు కాకుండా వీరితోపాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఉ కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 20**

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ప్రముఖ ఆలయం శ్రీరామాలయం దేవస్థానం వద్ద వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ దేవకి శ్రీనివాసులు, కొలిపర్తి వెంకటస్వామి, బచ్చు రమేష్, నార్లపాటి మల్లికార్జునరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూడి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు చక్కా బసవేశ్వరరావు, గొశీట్ల మల్లికార్జునరావు, కొలిపాకుల దుర్గా శ్రీను, బచ్చు వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, గోనుగుంట్ల అనిల్, కొలిపాకుల వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

### వ్యవసాయ శాఖ అధికారిని శైలజ



**పొదిలి, పెన్ పవర్, జనవరి 20**

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని శైలజ కోరారు. మంగళవారం నాడు మండలంలోని తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారిని శైలజ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆయా పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని శైలజ రైతులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అలాగే రైతులు సాగు చేస్తున్న పంటల ను పరిశీలించి, అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిని శైలజ తో పాటు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కె అరుంధతి , ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానంపై ఉక్కుపాదం..

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...

### మందుబాబుల అడ్డాలను శుభ్రం చేసిన పోలీసులు

### శాంతి భద్రతలే ధ్యేయమని ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ స్పష్టీకరణ







**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 20**

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, అద్దంకి రూరల్ పరిధిలోని, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాలను మందుబాబులు అడ్డాలుగా మార్చుకోవడం, తద్వారా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగడంపై ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ సీరియస్?గా స్పందించారు. సోమవారం మేదరమెట్ల గ్రామ పరిధిలో బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలను (ఓపెన్ బార్స్) గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు కూడా భాగస్వాములయ్యారు. ప్రధానంగా నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి, ఆయా ప్రాంతాలను శుభ్రపరిచారు.

**అసాంఘిక కార్యకలాపాలకు చెక్**

మేదరమెట్ల ఎస్సై రఫీ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, సీసాలు పగలగొట్టడం వంటి చర్యల వల్ల ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, న్యూసెన్స్ చేసినా సహించేది లేదని హెచ్చరించారు. అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, పరిశుభ్రమైన వాతావరణం కోసం పోలీస్ శాఖ చేపట్టిన ఈ మార్పుకు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెళ్ళిళ్లకు శుభ ముహూర్తాలు వచ్చేస్తున్నాయి !!!

### 2026లో అన్ని నెలల్లో పెళ్లిళ్లకు అద్భుతమైన ముహూర్తాలు ఉన్నాయి



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**

నూతన సంవత్సరం వచ్చింది. పెళ్లి కానివారంతా పెళ్లి ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. ఇంట్లో పెద్దలు కూడా పెళ్లీడు వచ్చిన పిల్లలకు సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. మరికొందరు కొంత ముందుగా నిశ్చితార్థాలు పెట్టుకున్నవారుంటారు. వారంతా కొంత సమయం తీసుకొని పెళ్లి చేసుకుందామనుకుంటారు. అందుకు తగినట్లుగా 2026 సంవత్సరం మొత్తం మంచి శుభపెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెపుతున్నారు. జ్యోతిష్యం ప్రకారం గురువు, శుక్రుడు ముహూర్తాలకు కారకులు. ఈ రెండు సూర్యుడితో కలుస్తుండటంతో మౌఢ్యమి అవుతుంది. జనవరిలో ముహూర్తాలు లేవు. ఫిబ్రవరి 14 తర్వాతే ముహూర్తాలు ప్రారంభమవుతాయి. అదే నెల 19 నుంచి మంచి ముహూర్తాలున్నాయి. సాధారణంగా మూఢమి ఉందని చాలామంది ఎటువంటి పనులు 14వ తేదీ వరకు తలపెట్టలేదు.

### పంచాంగ కర్తల ఉవాచ

ఫిబ్రవరి నెలలో 19, 20,21,22,24,25,26 తేదీల్లో మంచి ముహూర్తాలుమొదలయ్యాయి.

మార్చి నెలలో 4, 5,6,7,8,11,12,13,14,20,21,25,29 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

ఏప్రిల్ నెలలో 1,2,3,4,5,6,7,8,10,11,12,26,28,29,30 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

మే నెలలో 1, 3,5,6,7,8,9,10,12,13 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

అధిక జ్యేష్ఠ మాసం కారణంగా మే 18 నుంచి జూన్ 11 వరకు ముహూర్తాలు లేవు.

జూన్ 19,20,21,24,25,27,28 తేదీల్లో ముహూర్తాలున్నాయి.

జూలై 1,2,3,4,5,8,9 తేదీన వివాహ ముహూర్తాలున్నాయి.

ఆగష్టు నెలలో 16,18,20,21,22,23,24,25,26,27,28,30 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయని తెలిపారు.

సెప్టెంబర్ నెలలో 1,3,4,5 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

అక్టోబర్ నెలలో 11,14,29,30 మంచి ముహూర్తాలున్నాయి.

నవంబర్ కార్తీక మాసంలో ,11,13,14,18,19,20,21,22,24,25,26 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయని పండితులు తెలిపారు

డిసెంబర్ 2,3,,10,12,13,15,16,17,18,19,22,23,27,29,31 తేదీల్లో వివాహ శుభ ముహూర్తాలున్నాయని పండితులు తెలియజేస్తున్నారు.

# జిల్లా ఉత్తమ బీఎల్ఓగా కుంభా శిరీష

### కనగాలవారిపాలెం మహిళా సంరక్షణ కార్యదర్శికి అరుదైన గుర్తింపు

### 25న కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం


**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 20**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా స్థాయి ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)గా కొరిశపాడు మండలానికి చెందిన కుంభా. శిరీష ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కొరిశపాడు తహసీల్దార్ జి.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గం, కొరిశపాడు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 296 బీ.ఎల్?.ఓగా, కనగాలవారిపాలెం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిగా శిరీష విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన ఎన్నికల సంఘం జిల్లా స్థాయి పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ నెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నారని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిరీషను ఆదర్శంగా తీసుకుని మండలంలోని ఇతర బీఎల్?ఓలు కూడా ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల విధుల్లో చిత్తశుద్ధితో పని చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శిరీష ఎంపిక పట్ల రెవెన్యూ సిబ్బంది,



మండల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## దామచర్ల జనార్దన్ కు మన్నే రవీంద్ర శుభాకాంక్షలు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 20**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్. ప్రకాశంజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఒంగోలులోని ఆయన నివాసంలో మన్నే రవీంద్ర అయన వర్గీయులతో కలిశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి చేస్తున్నా కృషి పై అభినందించారు.రానున్న రోజులలో యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ జిలాని,వడ్లముడి లింగయ్య, పెద్దారవీడు నాయకులు వెన్న వెంకట రెడ్డి,మురారిపల్లి నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హద్దు దాటితే-చర్యలు తప్పవు

### పొదిలి మునిసిపల్ కమిషనర్ మారుతి రావు




**పొదిలి, పెన్ పవర్, జనవరి 20**

వ్యాపారులు తమ పరిధి దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవని పొదిలి మునిసిపల్ కమిషనర్ మారుతి రావు హెచ్చరించారు. మంగళవారం నాడు ఆయన పట్టణంలో పర్యటించి ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మారుతి రావు మాట్లాడుతూ వ్యాపారులు ఆక్రమణలకు పాల్పడకుండా తమ పరిధిలో సక్రమంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. అలా కాకుండా ఆక్రమణలకు పాల్పడుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరిస్తే, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు ఇతరులకు అంతరాయం లేకుండా తమ పరిధిలో వ్యాపారాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతి రావు తో పాటు మునిసిపల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# రబీలో వేసిన పంటలన్నీ ఈ -నమోదు చేసుకోవాలి

## రైతులకు సూచించిన మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**

గిద్దలూరు మండలంలో కొమ్ముసూరు, కొత్తకోట గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రబీ 2025-26 కి సంబందించి ఈ-పంట నమోదు కార్యక్రమం కొనసాగుతుందని . రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి , అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర , సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలన్నారు.

ఈ- పంట ప్రక్రియలో పూర్తి పారదర్శకతను రైతుల సహభాగిత్వాన్ని అమలు లోకి వ్యవసాయ శాఖ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ - పంట నమోదు ప్రక్రియ లో రైతులను భాగస్వామ్యం చేసే భాగంగా ఎస్ ఎమ్ ఎస్ విధానాన్ని అమలులోకి తీసుకోచిన వ్యవసాయ శాఖ. గిద్దలూరు మండలం లో రబీ 2025-26 సంవత్సరంలో మొత్తం 26136 భుకమతాలను లక్ష్యంగా నిర్దేసించటమైనదన్నారు. ఈ- పంట నమోదు చేసే ముంది మూడు అంచెలుగా రైతులకు ఎస్ ఎమ్ ఎస్ పంపడమవుతుందని. గ్రామ సహాయకులు రైతు యొక్క పంటను ముందు గానే యాప్ లో షెడ్యూల్ చేసిన వెంటనే పాలనా రోజున మీ పంట నమోదుకు పున రావతమవుతుందని ఎస్ ఎమ్ ఎస్ రైతుకు పంపడమవుతుందని. షెడ్యూల్ చేసిన రోజున రైతు సమక్షంలో పంట నమోదు చేసిన తరువాత మరల ఇంకో ఎస్ ఎమ్ ఎస్ రైతుకు పంపడమవుతుందన్నారు ఏదైనా గ్రెవైన్స్ వుంటే రైతు గ్రామా సహకులకు తెలియచేయవచ్చునని గ్రీవన్స్ ఎమిలేక పోతే రైతు ఆర్ ఎస్ కెఎస్ వద్ద గాని లేకపోతే ఆన్లైన్ లింక్ ద్వార గాని ఎ-పంట వివరాలను దృవీకరించిన తరువాత మూడవ ఎస్ ఎమ్ ఎస్ రైతుకు వస్తుందని తెలిపారు. గ్రామ సభ అనంతరం మొక్కజొన్న పంట క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు , ఆ పంటలో వచ్చు చీడ పీడలు వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మునూరు సర్పంచ్ రామసుబ్బారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు గోవింద్ భాష, మస్తాన్ , రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి, పట్టాభి రామస్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 20**

మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో శ్రీ లక్ష్మీ అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పట్టాభి రామస్వామి వారి 21వ వార్షిక బ్రహ్మోస్తవ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకి ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు.

## లక్ష్మీపురం అడవిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

### గుర్తిస్తే తెలపాలన్న గుడ్లూరు పోలీసులు.



**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 20**

మండలం పరిధిలోని చేవూరు గ్రామ సరిహద్దులలో అడివిలక్ష్మీపురం గ్రామానికి దగ్గరలో ఉన్న అడవిలో గుర్తుతెలియని మృతదేహం గుర్తించడం జరిగినదని, మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై వి.వెంకట్రావు మంగళవారం తెలిపారు. మృత దేహం వివరాలు ఇలా ఉన్నాయని అన్నారు. మృతదేహం పురుషునిది అని, వయస్సు సుమారు 60--65 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎత్తు సుమారుగా 5.5 నుండి 5.8 అడుగులు కలదని, జుట్టు నెరిసి ఉన్నదని, ఎరుపు రంగు ఫుల్ అండర్వేర్ ధరించి, పైభాగంలో దుస్తులు లేవని, ఎటువంటి ఆభరణాలు కూడా లేవని ఎస్సై తెలియజేశారు. మృతదేహం వివరాలు తెలిసిన ఎడల గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు గానీ, గుడ్లూరు ఎస్సై 9121102206 కు గానీ, గుడ్లూరు సీఐ 9440700027 నెంబర్లకు తెలుపాలని అన్నారు.

## విషాద ఘటన.. ప్రాణాపాయ స్థితిలో కందుకూరు కానిస్టేబుల్





**కందుకూరు పెన్ పవర్, జనవరి 20:**

తల్లి కండీషన్ సీరియస్ కావడంతో హాస్పిటల్ కు తరలించే క్రమంలో బైక్ యాక్సిడెంట్ కు గురై కుమారుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఘటన కందుకూరులో జరిగింది. వివరాలలోకి వెళితే పట్టణానికి చెందిన షాజీద్ అనే కానిస్టేబుల్ సోమవారం రాత్రి విధులలో ఉండగా తన తల్లి అస్వస్థతకు గురైందని ఫోన్ వచ్చింది. హుటాహుటిన ఇంటికి వెళ్లిన షాజీద్ తన తల్లి పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్ ను పిలిపించాడు. పట్టణంలోని ఓ వైద్యశాలకు తరలిస్తూ అంబులెన్స్ తోపాటు బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో కోటారెడ్డి నగర్ కూడలి వద్ద షాజీద్ బైక్ ను మరో బైకర్ ఢీకొట్టాడు. దీంతో సాజిద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పట్టణ ఎస్సై, సీఐ లు షాజీద్ ను వెంటనే ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఈలోపు షాజీద్ తల్లి స్థానిక వైద్యశాలకు చేరేలోపు మృతి చెందింది. ఒంగోలు ప్రవేటు వైద్యశాలలో చేరిన షాజీద్ పరిస్థితి కూడా విషమంగా ఉంది. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున ఆ కూడలిలో మట్టి కుప్పలు, గుంటలు ఉన్నాయని రాత్రి సమయంలో అవి కనపడక అక్కడ టర్న్ తీసుకునే వాహనదారులు అర్ధంకాక ఘటన జరిగినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తల్లి అంత్యక్రియలు కూడా చూడలేని కోమాలో ఉన్న సాజిద్ కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## ఆటో డ్రైవర్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్.

**పెన్ పవర్, పామూరు, జనవరి 20**

ఆటో డ్రైవర్ చీమలదీన్నే మహర్షి పై అమానుషంగా దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మరియు సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ లు అన్నారు. మంగళవారం స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్లో మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ చీమలదీన్నే మహర్షి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అవసరమైతే ప్రజా సంఘాలు కలుపుకొని ఉద్యమం చేస్తామని అన్నారు. లేనిపక్షంలో మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను కలవడం జరుగుతుందని వారు అన్నారు. రజక సంఘానికి, నాయకులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని మౌలాలి అన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ మాట్లాడుతూ దళితులు, బహుజనుల పై జరిగే దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. ఆటో డ్రైవర్ చీమల దీన్నే మహర్షి వ్యక్తికి ఆటో తగిలిందని అతనిని స్తంభానికి కట్టేసి వస్త్రాలు విప్పి కొట్టారనేది అమానుష నేరం. అన్ని రంగాలలో అభివృద్ధి



జరుగుతున్న దళితులు, బహుజనుల పై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు ఆపలేకపోతున్నాయని వారు ఆరోపించారు. మహర్షి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, ఆకుల మోహన్ రావు, లోకసాని రమణయ్య, సూరీపోగు దేవకుమార్, చీమలదిన్నె మాలకొండయ్య , దేవరాజు గట్టు హరీష్, మహేంద్ర, అనిల్, మధుబాబు, రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైరెడ్డి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 20**

మండలంలోని పైరెడ్డిపాలేం గ్రామంలో వి రాము ఆధ్వర్యంలో పొలం పిలోస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఇ.నిర్మలా కుమారి మాట్లాడుతూ కంది శనగ పంటలో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. రైతులు తప్పనిసరిగా రైతు సేవకేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా మీ ఆధార్ కార్డు పట్టాదారు పాసు బుక్ ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నచో వారికీ ఒక యూనిక్యూ నెంబర్ వస్తుందని తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా అన్నీ పథకాలు లబ్ధి పొందవచ్చునని తెలిపారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగు నివారణకు గూళ్ళు ఎక్కువగా కనిపిస్తే తయోడికార్బ్ 300 గ్రాములు ఒక ఎకరాకు లేదా ఇమామెక్తిన్ బెంజోయేట్ 0.4గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఇండాక్సి కార్బ్ 200 మి. లి ఒక ఎకరా డై క్లోరోవాస్ 1.0 మి. లి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు రసాయనక ఎరువులు తగ్గించి పచ్చిరొట్ట ఎరువులను వేసుకొని భూమిలో సేంద్రీయ కర్బనం పెంచుకోవాలని అన్నారు. ఒకే పంట మీద ఆధారపడకుండా ఆదాయం వచ్చే చిరుధాన్యాలను పండించుకోవాలని సూచించారు. రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని,పై పాటుగా యూరియా ఎరువులకు బదులు నానో యూరియా, డి ఏ పి కి బదులు నానో డిఏపి వాడాలని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి వి. రాము మాట్లాడుతూ రైతులందరూ వేసిన పంటలన్నింటికీ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు వై. సుష్మ గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోమినేని





**కందుకూరు పెన్ పవర్, జనవరి 20**


ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కు జిల్లా టిడిపి నాయకుడు సోమినేని రవీంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దామచర్ల జనార్ధన్ జన్మదిన సందర్భంగా సోమనేని రవీంద్ర ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులో సోమనేని రవీంద్ర ఏర్పాటుచేసిన జనార్ధన్ జన్మదిన సందర్భంగా దామచర్ల జనార్ధన్ దంపతుల భారీ కటౌట్ అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ అన్నయ్య జనార్ధన్ జీవితములో ఉన్నత పదవులు అలంకరిస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రవీంద్ర ఆకాంక్షించారు.

# షేక్ ఖాసిం వలిని ఆదుకోండి

### హైటెన్షన్ విద్యుత్ వైర్లు తొలగించండి

### విద్యుత్ షాక్ కు గురైన బాలుడికి నష్టపరిహారం చెల్లించాలి

### కరెంట్ ఆఫీస్ కార్యాలయం వద్ద 17,18వ బ్లాక్ వాసుల ఆందోళన



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 20**

ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరిగి మరణించడం, దివ్యాంగులుగా మారడం తరచూ జరుగుతున్న పట్టించుకోవడంలేదని 17,18వ బ్లాక్ వాసులు ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద మహమ్మద్ నగర్ వాసులు ఈ నెల 17వ తేదీన విద్యుత్ వైర్లు తగిలి ప్రాణాయాపస్థితిలో ఉన్న బాలుడు షేక్.ఖాసీం వలిని ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలంటు రోడ్డుపై బఠాయించి నిరసన తెలిపారు. తండ్రి లేక తల్లి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వారు పేర్కొన్నారు. హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి బాలుడు తీవ్రగాయాలై ప్రాణాపాయ స్థితిలో గుంటూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని, పిల్లవాడిని కాపాడాలని కోరారు. గృహాల మధ్యలో నుండి పోయే ఈ విద్యుత్ వైర్లను తొలగించాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. వాటిని తొలగించకపోవడంతో ఇప్పటివరకు ఐదుగురు మృతిచెందాగా, మరో కొంతమందికి చేతులు కార్లు వంటివి కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలంటూ విద్యుత్ అధికారులకు వారు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, వైఎసచవతీచర్ సిపి, పలు ప్రజాసంఘాల నాయకులు, 17,18వ బ్లాక్ ప్రజలు పాల్గొన్నారు.



## కేంద్ర బాషా విభాగంలో ప్రథమ బహుమతి అందుకున్న ప్రిన్సిపాల్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 20**

భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పీఎం కేంద్రీయ విద్యాలయ కందుకూరు, భాషా విభాగానికి, మధ్యప్రదేశ్?లోని ఇండోర్?లో ఉన్న దేవి అహిల్య విశ్వవిద్యాలయంలో, హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా దక్షిణ ప్రాంత అధికార భాషా పురస్కారాల విభాగంలో ప్రథమ బహుమతిని అందుకున్నారు. కేంద్రీయ విద్యాలయ కందుకూరు ప్రిన్సిపల్ అర్జున్ సింగ్ కి కేంద్ర బాషా విభాగం లో ప్రథమ బహుమతిఈ పురస్కారం వచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# కొమరోలు పశ్చిమబెంగాల్ వాసి లస్కర్ అనుమానస్పద మృతి

మృతదేహం పై కనిపించిన గాయాలు -మృతుని సమీప బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు.

కొమరోలు లోని మహి ఫ్యాషన్స్ దుకాణంలో వర్కర్‌గా పనిచేస్తున్న లస్కర్.

పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తగు చర్యలు - కొమరోలు ఎస్సై నాగరాజు వెల్లడి

**కొమరోలు పెన్ పవర్ జనవరి 20**

కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో నిర్వహిస్తున్న మహి ఫ్యాషన్స్ షాపులో వర్కర్ గా పని చేస్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన ముంజూర్ ఆలం లస్కర్ (44) అనే వ్యక్తి మంగళవారం ఉదయం తాను పని చేస్తున్న షాపులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని కొమరోలు ఎస్సై జె. నాగరాజు తెలిపారు. కొమరోలు లోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో మహేశ్వరి అనే మహిళ మహి ఫ్యాషన్ షాపును నిర్వహిస్తున్నది. షాపులో పనిచేయుటకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ముంజూర్ ఆలం లస్కర్ ను ఈ నెల 1వ తేదీన నియమించుకున్నారు .ఆ మేరకులస్కర్ మగ్గం పనితోపాటు చీరలు, జాకెట్లకు డిజైన్ వర్క్ చేస్తూ ఉండేవాడు. అయితే మద్యం తాగి అలవాటు గల లస్కర్ సోమవారం రాత్రి మద్యం సేవించి షాప్ లో నిల్వ ఉన్న 30,000 రూపాయల విలువగల చీరలు బ్యాగ్ లో సర్దుకొని పారిపోయేందుకు ప్రయత్నిస్తూ సమీప వీధిలో పడి ఉండగా తాము సమాచారం అందుకొని అతనిని షాపుకు తరలించినట్లుగా షాపు నిర్వాహకులు తెలిపారని ఎస్సై చెప్పారు. కాగా మంగళవారం ఉదయం లస్కర్ తన నివాసం ఉంటున్న షాపులోనే మృతి చెంది ఉండటాన్ని గమనించిన షాప్ నిర్వాహకులు సమాచారాన్ని లస్కర్ బంధువులకు ఫోన్ ద్వారా తెలియజేశారని, ఆ మేరకు కంభంలో పనులు చేసుకుంటున్న లస్కర్ సమీప బంధువులు మంగళవారం కొమరోలు చేరి లస్కర్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తమకు ఫిర్యాదు చేశారని ఎసచవతీతీచ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి, శవానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. అయితే లస్కర్ మృదేహంపై గాయాలు కనిపించడంతో లస్కర్ మద్యం సేవించి మృతి చెందాడా? లేక అతని మృతికి ఇతర కారణాలు ఉన్నాయా ? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగరాజు వివరించారు. ఇదిలా ఉండగా షాపు నిర్వాహకుల కథనం మేరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన లస్కర్ ఈనెల 1వ తేదీన తమ షాపులో పనిచేయుటకు వర్కర్ గా చేరాడని, అతడు నిత్యం మద్యం సేవిస్తూ ఉన్నందువల్ల అనేక పర్యాయాలు అతనిని మందలించి, పగలు కూడా మద్యం తాగటం వల్ల షాపు కు మహిళలు రావడానికి భయపడతారని ,దీనితో వ్యాపారం దెబ్బతింటుందని చెప్పామని తెలిపారు .కాగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మద్యం సేవించిన లస్కర్ షాపులో నిల్వ ఉన్న 30 వేల రూపాయల విలువ చేసే చీరలను తన బ్యాగులో సర్దుకుని పారిపోయేందుకు ప్రయత్నిస్తూ ఉండగా అతనిని గమనించిన టీ దుకాణదారుడు తమకు సమాచారం అందించాడని



వెంటనే తాము లస్కర్ కొరకు గాలింపు చేయగా , లస్కర్ లక్ష్మయ్య హోటల్ కి వెళ్లే దారి పక్కన బ్యాగును వదిలేసి మరికొంత దూరంలో మద్యం మత్తులో రోడ్డు మార్జిన్ లో స్వల్ప గాయాలతో పడి ఉండటానికి గమనించామని, వెంటనే అతనిని మరో వ్యక్తి సహకారంతో మోటార్ బైక్



పై పోలీస్ స్టేషన్ తరలించి అతనిపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా, లస్కర్ పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడని, అందువల్ల అతనిని ఉదయం స్టేషన్కు పిలుచుకొని రావాలని పోలీసులు చెప్పారని వారు తెలిపారు. ఆ మేరకు తాము లస్కర్ ను తమ షాపుకు చేర్చి సపర్యలు చేశామన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో కూడా తాము షాపుకు వెళ్లి లస్కర్ ముఖంపై నీళ్లు చల్లి నీరు త్రాగించామని ,ఆ అతడు మద్యం మత్తు నుంచి కొంత కోలుకున్నట్లుగా గుర్తించామన్నారు .ఆ తర్వాత ఎనిమిది గంటల సమయంలో మళ్లీ షాపుకు వెళ్లి చూడగా లస్కర్ మృతి చెంది ఉన్నాడని వారు తెలిపారు. ఆ మేరకు తాము కొమరోలు పోలీసులకు, లస్కర్ భార్యకు, బంధువులకు సమాచారం అందించామని వారు చెప్పారు. లస్కర్ మృతదేహంపై గాయాలు ఉన్నందువల్ల లస్కర్ మృతిపై అతని బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. మద్యం మత్తులో లస్కర్ మృతి చెంది ఉన్నట్లయితే అతని శరీరంపై గాయాలు ఎందుకు ఉంటాయని వారు ప్రశ్నిస్తున్నారు.

# పశువులకు భీమాసౌకర్యం చేయించుకోవాలి





**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 20**

మండలంలోని ఇప్పగుంట గ్రామం లో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం న కు ముఖ్య అతిధి గా పొన్నలూరు ఎంపీడీఓ డా :పి. సుజాత హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పాడి రైతులు గొర్రెలు, మేకల పెంపకదారుల గురించి మాట్లాడుతూ సకాలంలో టీకాలు చేయించు కోవాలి. పశువులకు పశు భిమా చేయించు కోవాలి అని సూచించారు. రైతులకు నట్టల నివారణ మందులు లివర్ టానిక్ లు అందించారు. అనంతరం డా కోటేశ్వరరావు పశువులకు చికిత్స అందించారు. ఈ శిబిరం లో ఇప్పగుంట భారతి శ్రీ,ఇప్పగుంట తాతారావు , చెరుకూరు హరీష్ ఉన్నం కొండలరావు, ఉన్నం నరసింహారావుగ్రామస్తులు రైతులు తదితరులు హాజరైనారు.

# అక్షరాస్యతలోనూ మనమే ముందుండాలి..

అద్దంకి ఎంపీడీవో వరూధిని



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 20**

అద్దంకిలో 'అక్షర-ఆంధ్ర' ఉల్లాస్ పథకంపై ఎంపీడీఓ వరూధిని సచివాలయ అధికారులు, మెప్మా సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అక్షర క్రమంలోనే కాకుండా, అక్షరాస్యతలోనూ అద్దంకి రాష్టంలోనే ముందుండేలా ప్రణాళికలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మండలంలో డ్వాక్రా, ఉపాధి హామీ, మెప్మా పరిధిలోని మొత్తం 7,600 మందిని గుర్తించి అక్షర కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మ్యాచింగ్-బ్యాచింగ్ పద్ధతిలో తరగతులు నిర్వహిస్తున్నామని, అభ్యాసకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఫిబ్రవరి చివరి నాటికి 100 గంటల్లో 8 పాఠ్యాంశాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో మెప్మా సీ.ఎం.ఎం సత్యవతి, శ్రీలత, రాము, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు




**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 20:**

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం (అగ్నిగుండ ప్రవేశం చేసిన రోజు) సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గుడ్లూరులో మెయిన్ బజారులో ఉన్న ఆర్య వైశ్య రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించి, ఆలయ అర్చకులచే అమ్మవారికి కుంకుమ పూజ మరియు అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వాసవి సిస్టర్స్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు మరియు గ్రామస్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు తుమ్మలపెంట కొండయ్య శెట్టి, గరటయ్య, ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, మండల బిజెపి అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్తూరు అనీష్ మరియు వాసవి సిస్టర్స్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిల్కారి కాల్ సేవలు గర్భిణీ లు, బాలిశీతలు సద్వినియోగం చేసుకోండి

## కిల్కారి ప్రోగ్రాం అధికారి రాజు



**పెన్ పవర్, పామూరు, జనవరి 20**

కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీ, బాలిశీతల కొరకు ప్రవేశపెట్టిన పథకం గురించి మండలంలోని బొట్లగూడూరు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కిల్కారి ప్రోగ్రాం అధికారి రాజు కేంద్ర ప్రభుత్వం కిల్కారి కాల్ సర్వీస్ పైన ఆశ వర్కర్లకు, ఏఎం లు, పీహెచ్ సి, సిబ్బందికి అవగాహన కలిపించారు. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ కిల్కారి కాల్ ద్వారా తల్లీ మరియు బిడల యొక్క ఆరోగ్య సమాచారం అందిచబడుతుంది. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెల కు ఒక సారి గర్భిణీ, బాలిశీతల యొక్క సెల్ ఫోన్ కు ఫోన్లు వస్తాయి . కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు బాలింతలు వాళ్ళ సెల్ ఫోన్ లో సేవ్ చేసుకోవాలి. అనంతరం ప్రభుత్వం ఫోన్ వచ్చినపుడు పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలిశీతలు ఉపయోగిశీచుకోవాలిని కిల్కారి ప్రోగ్రాం అధికారి రాజు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్. దాదా షరీఫ్, డాక్టర్. రవళి ప్రియాంక, హెచ్ ఈ ఓ. శ్రీధర్,ానీచీ పి హెచ్ న్, సరళమ్మ , ఏఎం లు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# లాంగ్ లివ్ డీజే ఆర్ ఎమ్మెల్యే దామచర్ల జన్మదిన సందర్భంగా తెదేపా నేతలు, అభిమానుల పలు సేవా కార్యక్రమాలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 20**

జనహృదయ విజేత, అభివృద్ధి ప్రదాత పేద ప్రజల ఆశాజ్యోతి, అన్ని వర్గాల అభిమానాన్ని కాంక్షించే నిజమైన నాయకుడు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు జన్మదిన సందర్భంగా మంగళవార తెదేపాశ్రేణులు ఒంగోలు నగరంలోని పలు వృద్ధాశ్రమాలలో, అనాధాశ్రమాలలో, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శివం శరణాలయంలో శివం పౌండేషన్ చైర్మన్ గోల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు వృద్ధులు, అనాధలు, పేదల మధ్య ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఒంగోలు తహసిల్దార్ పిన్నిక మధుసూదన్ రావు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు తహసిల్దార్ పిన్నిక మధుసూదన్ రావు చేతుల మీదగా పేదలకు బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు అన్నదానం నిర్వహించిన అనంతరం మధుసూదన్ రావు మాట్లాడుతూ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజున సేవా కార్యక్రమాలు ద్వారా శివం పౌండేషన్ పేదలకు అండగా నిలవడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, చెరుకూరి ఆదిలక్ష్మి, పునుగుపాటి వెంకటేశ్వర్లు, గుదెగాలి రెడ్డి, బైనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**పునుగుపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పునుగుపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఒంగోలు కమ్మ పాలెం ఆశయం వృద్ధాశ్రమం నందు వృద్ధులు, అనాధలు, పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పునుగుపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న జనార్ధన్ కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమంలో ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు లీలారాణి, ఎస్ కే జిలాని, బత్తుల మాలకొండయ్య, బైన బోయిన వెంకటేశ్వర్లు, శ్రీను, బత్తుల మాల







కొండయ్య, గాలి రెడ్డి, ఆకుల బాల నరసింహ, ధర్మవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ లో ఎమ్మెల్యే దామచర్ల జన్మ దినాన్ని పురస్కరించుకొని సూర్య శ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ లో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ట్రస్టులో ఉన్న దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు.



# పండుగొచ్చిందా! ఒంగోలు నగరం పులకరించిందా !!

**– అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాది గా తరలివచ్చిన తెదేపా శ్రేణులు, దామచర్ల కుటుంబ అభిమానులు –**

**– అట్టహాసంగా అత్యంత వైభవంగా జై డిజేఆర్ నినాదాలతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు వేడుక**













**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 20**

ఒంగోలు నగరానికి పండగొచ్చిందా.. ప్రజల గుండెల్లో పూనకమే వచ్చిందా, అంబరాన్ని అంటిన సంబరం లా ప్రజాభినేత దామచర్ల జనార్దన్ జన్మదినం సందర్భంగా ప్రజల అభిమానం పూల వానగా పరచుకున్నట్లే ఉంది!. జననేత దామచర్ల జనార్ధన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెదేపా శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.

" మా నాయకుడు మా కుటుంబ సభ్యుడే"

అన్న భావమే ఆత్మీయకలబోసిన ఆనందతాండవం అయింది. శుభాకాంక్షల వెల్లువై పోటెత్తింది. ఎకబికిన నాలుగు గంటలు నిర్విరామంగా కొనసాగిన అభిమానుల ఆత్మీయ అభినందనలు జనం నాయకుడు , పేద ప్రజల గుండెచప్పుడు జనార్ధనుడే అనేలా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అభిమానుల తెలుగుదేశం పార్టీ శ్రేణుల జయజయధ్వానాల మధ్య జరిగినది. ఈ వేడుకకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు కేకును కట్ చేసి ఆయనకు తినిపించారు. అనంతరం వేలాదిక తరలివచ్చిన తెదేపా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దామచర్ల కుటుంబ అభిమానులు అధికారులు పలు ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు బారులు తీరి దామచర్ల జనార్దన్ రావు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూల బొకేలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు మునిసిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఒంగోలు ఇన్చార్జి మున్సిపల్ మాజీ చైర్మన్.. ఒంగోలు ఏఎంసీ మాజీ చైర్మన్ సింగరాజు వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వై.వి సుబ్బారావు, ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ కఫిల్ భాష, టీవీ శ్రీరామ్మూర్తి, కామేపల్లి శ్రీనివాసరావు, తాతా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక వక్త పోటీ కరపత్రం ఆవిష్కరణ



**పెన్ పవర్,పామూరు, జనవరి20.**

మండలంలో వగ్గంపల్లి , చెలమ్మకూరు, వీరభద్రపురం , నల్లమరిల్ల , మాలకొండ పురం జిల్లా ప్రభుత్వ పాఠశాలలో , జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వక్త పోటీ కరపత్రం మంగళవారం ఆవిష్కరణ. ఈ సందర్భంగా షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక జన బాహుళ్యముతో మమేకమై గత 37 సం.లుగా వివిధ రంగాలలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. విద్య, ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, మహిళా సాధికారత మొదలగు విభిన్న రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు ప్రజల మన్ననలు పొందింది. విద్యార్థినీ, విద్యార్థులు విద్యాబుద్ధులతో పాటు చక్కగా మాట్లాడగలగడం మారుతున్న ప్రపంచ మానవ వనరుల అవసరాలలో అత్యంత ఆవశ్యకము. అందుకే వక్త అనే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర మరియు జిల్లా, మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వక్త అంటే బాగా మాట్లాడగలగేవాడు, ప్రసంగించేవాడు అని అర్థం. తక్కువ సమయంలో సులువుగా స్పష్టంగా విషయాన్ని చెప్పగలిగేలా తీర్చిదిద్దటం. విద్యార్థికి చక్కగా మాట్లాడగలిగే నైపుణ్యం వుంటే ప్రపంచంలో ఏ దేశంలో నైనా ఏ రంగంలో నైనా రాణించగలరు. విద్యార్థుల భవితకై నిరంతరం శ్రమించే మీరు పాఠశాలల, కళాశాలల స్థాయిలలో 8, 9, 10 తరగతులు వారికి మరియు కళాశాల వారికి ఈ పోటీలను నిర్వహించడానికి తోడ్పాటు అందిస్తారని నేషనల్ సైన్స్ డే రోజు బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడిగా అల్లం వెంకటేశ్వర్లు

**-ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపిన అల్లం వెంకటేశ్వర్లు**





**కందుకూరు పెన్ పవర్, జనవరి 20**

కందుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన, కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన అల్లం వెంకటేశ్వర్లు మంగళవారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయనను శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవాలని అల్లం వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఓగూరు తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భోగినేని వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రాయపాటి శ్రీనివాసరావు, చల్లా కొండయ్య, పచ్చవ తిరుపతి స్వామి ఆంద్రా వెంకటేశ్వర్లు, ఏపూరి మనోహర్, పల్లె రఘు తానికొండ ప్రతాప్, దివి హరికృష్ణ, కొల్లూరి అశోక్ తొట్టెంపూడి సురేష్, చల్లా మహేంద్ర, చల్లా కళ్యాణ్, పొటికలపూడి వంశీ, భోగినేని సురేష్ పిటికీటి మాధవ చల్లా వెంకటేశ్వర్లు, దివి ప్రసాద్, దివి శ్రీకాంత్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అప్పు ఎగ్గొట్టాడనే నెపంతో వ్యక్తిని కారులో ఎక్కించుకుని వెళ్తున్న సంఘటన

**రాచర్లలో అదుపులోకి తీసుకున్న పోలీసులు.**




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 20**

వెల్లుపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అప్పు ఎగ్గొట్టి తిరుగుతున్నాడనే నెపంతో, అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అతన్ని వెతుకుతూ గిద్దలూరుకు చేరుకుని ఎల్ ఐ సి కార్యాలయం సమీపంలో అప్పుఉన్న వ్యక్తి కనబడగానే అప్పు ఇచ్చిన వ్యక్తులు తాము వచ్చిన జీప్ లో ఎక్కించుకుని వెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అప్పు విషయం మాట్లాడేందుకు అంటూ అతడిని కారులో ఎక్కించుకున్న సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు ఇది కిడ్నాప్ ప్రయత్నం కావచ్చని అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై వాహనం వెళ్లే మార్గంలో రాచర్ల వద్ద అడ్డగించి వారిని అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాప్ అనే అనుమానంతో వెంటనే పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు. గిద్దలూరులో వ్యక్తి కనిపించడంతో కారులో ఎక్కించుకొని మాట్లాడదామని తీసుకెళ్తున్నట్టు వారు చెబుతున్నప్పటికీ, స్థానికులు మాత్రం ఇది కిడ్నాప్ అయి ఉండొొచ్చని భావించి పోలీసులకు కాల్ చేయడంతో విషయం బయటకు వచ్చింది. దీనితో రాచర్ల పోలీసులు వాహనాన్ని ఆపి, అందులో ఉన్న ముగ్గురిని విచారించిన అనంతరం గిద్దలూరు పోలీసులకు అప్పగించారు.

**గిద్దలూరు సీఐ సురేష్ వివరణ**

ఈ ఘటనపై గిద్దలూరు సీఐ సురేష్ మాట్లాడుతూ "అప్పు కోసం మాట్లాడేందుకు తీసుకెళ్లామని నిందితులు చెబుతున్నారు. పూర్తి విచారణ చేసి అన్ని కోణాల్లో సమాచారం సేకరించిన తర్వాత ఇది కిడ్నాప్ ఘటన కాదా? అనే విషయాన్ని నిర్ధారిస్తాం" అని తెలిపారు. పూర్తి విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనపై పోలీసులు బాధితుడి వాంగ్మూలం, నిందితుల వివరణ, అలాగే వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న వివరాలను సేకరిస్తున్నామన్నారు. మొత్తం నిజానిజాలు తేలిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# దామచర్ల జనార్దన్ కుజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఖాజా రసూల్.

**పెన్ పవర్, పామూరు, జనవరి 20.**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కు పామూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కాజా రసూల్ (కావేరి రసూల్) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఒంగోలులోని ఆయన నివాసంలో దామచర్ల జనార్ధన్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షింసినట్లు రసూల్ తెలిపారు.

## 120 బంతుల్లో 74 డాట్ బాల్స్.. RCB జట్టులో
# అదరగొడుతున్న లేడీ హేజల్ వుడ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో జోష్ హేజల్ వుడ్ ఎలాంటి బౌలింగ్ తో ఆకట్టుకున్నాడో తెలిసిందే. పిచ్ తో సంబంధం లేకుండా ఎలాంటి స్టార్ బ్యాటర్ అయినా ఈ ఆసీస్ బౌలర్ కంట్రోల్ చేయగలడు. స్వింగ్, బౌన్స్ తో పాటు లైన్ అండ్ లెంగ్త్ తో దడ పుట్టే బంతులను వేస్తాడు. గత సీజన్ ఐపీఎల్ లో హేజల్ వుడ్ పవర్ ప్లే బౌలింగ్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. బ్యాటర్లు రెచ్చిపోయే పవర్ ప్లే లో.. హేజాల్ వుడ్ తన వైవిధ్యమైన బంతులతో డాట్ బాల్స్ వేసేవాడు. డాట్ బాల్స్ వేయడంలో ఈ ఆసీస్ పేసర్ తనకు తానే సాటి. మహిళా ప్రీమియర్ లీగ్ లో కూడా ఒక పేసర్ హేజాల్ వుడ్ ను గుర్తు చేస్తుంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మాయిలు రప్ఫాడిస్తున్నారు. ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ గెలిచి అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకున్నారు. ఈ సీజన్ లో ఆర్సీబీ విజయాల్లో ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ లారెన్ బెల్ తన బౌలింగ్ తో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చింది. ఆడిన మ్యాచ్ ల్లో పొదుపుగా బౌలింగ్ చేసింది. 5 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బెల్.. ఓవరాల్ గా 120 బంతుల్లో ఏకంగా 74 డాట్ బాల్స్ వేసి ఆశ్చర్యపరిచింది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్ల కోటా వేసిన ఈ ఇంగ్లాండ్ పేసర్ ఒక్క మ్యాచ్ లో కూడా 30 పరుగులు ఇవ్వకపోవడం విశేషం.

తొలి మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్లలో కేవలం 14 పరుగులే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది. రెండు మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీసుకుంది. మూడో మ్యాచ్ ల్లో 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు.. నాలుగో మ్యాచ్ లో 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. తాజాగా సోమవారం (జనవరి 19) గుజరాత్ జెయింట్స్ పై నాలుగు ఓవర్లలో 24 పరుగులు ఇచ్చి వికెట్ తీసుకుంది. పవర్ ప్లే లో లారెన్ బెల్ ప్లేయర్లను కట్టడి చేయడంతో ఆర్సీబీ జట్టుకు పట్టు లభిస్తోంది. బెల్ బౌలింగ్ ను పొగుడుతూ ఫ్యాన్స్ లారెన్ బెల్ నుఆర్సీబీ మెన్స్ జట్టులోని జోష్ హేజాల్ వుడ్ తో పోలుస్తున్నారు. ఆర్సీబీ మహిళా జట్టులో కూడా ఒక హేజల్ వుడ్ ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్లే ఆఫ్స్ కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు:**

సోమవారం (జనవరి 19) జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 61 రన్స్ తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 178/6 స్కోరు చేసింది. యంగ్ సెన్సేషన్ గౌతమి నాయక్ (55 బాల్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 73) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. రిచా ఘోశ్ (27), కెప్టెన్ స్మృతి మంధాన (26) కూడా రాణించారు. గుజరాత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, గార్డ్‌నర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేజింగ్‌లో గుజరాత్ 20 ఓవర్లలో 117/8 స్కోరు మాత్రమే చేసి ఓడింది. కెప్టెన్ యాష్లే గార్డ్‌నర్ (43 బాల్స్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 54) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. సయాలీ సత్ఘారే (3/21) మూడు వికెట్లతో దెబ్బకొట్టింది. గౌతమి నాయక్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

# కిషాన్ ఇన్.. అర్షదీప్ ఔట్: తొలి టీ20కి ఆసక్తికరంగా టీమిండియా ప్లేయింగ్ 11




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. టీ20 సిరీస్ కోసం సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 బుధవారం (జనవరి 21) నాగ్‌పూర్ వేదికగా విదర్భ క్రికెట్ అసోసియేషన్ లో జరగనుంది. వరల్డ్ కప్ స్వదేశంలో జరగనుండడంతో ఈ 5 టీ20 మ్యాచ్ లను ఇండియా ప్రాక్టీస్ గా ఉపయోగించుకోవాలని చూస్తుంది. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా అన్ని విభాగాల్లో పటిష్టంగా కనిపిస్తుంది. మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. తొలి టీ20 మ్యాచ్ లో ఇండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. వరల్డ్ కప్ కు కిషాన్ సెలక్ట్ అయ్యాడు. మరోవైపు శ్రేయాస్ కేవలం న్యూజిలాండ్ టీ20 సిరీస్ కు మాత్రమే ఎంపికయ్యాడు. ఈ కారణంగా గాయపడిన తిలక్ వర్మ స్థానంలో జట్టులో వచ్చిన శ్రేయాస్ అయ్యర్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు లేవు. వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉన్న కిషాన్ కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోఖా లేదు.ఆరో స్థానంలో రింకూ సింగ్ లేదా శివమ్ దూబేలలో ఒకరు జట్టులోకి రానున్నారు. దూబే ఆల్ రౌండర్ కావడంతో ఛాన్స్ లభించే అవకాశం ఉంది. ఏడో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ స్థానం పక్కా. ఎనిమిదో స్థానంలో హర్షిత్ రానాకు ఛాన్స్ దక్కొచ్చు. ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో హర్షిత్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో జట్టు యాజమాన్యం రానా వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి స్థానాలు కన్ఫర్మ్ అయిపోయాయి. ఫాస్ట్ బౌలర్ గా జస్ప్రీత్ బుమ్రా జట్టులో కొనసాగుతాడు. తొలి టీ20కి రింకూ సింగ్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషాన్,రవి బిష్ణోయ్ బెంచ్ కు పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**న్యూజిలాండ్ తో తొలి టీ20కి ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషాన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్

# ఇండియాలో వరల్డ్ కప్ ఆడం.. ఐసీసీ ఒత్తిడికి ఆలోచన మార్చుకోము: బంగ్లాదేశ్ స్పోర్ట్స్ అడ్వైజర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2026 ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ ఆడే సూచనలు కనిపించడం లేదు. భద్రతా కారణాలు చూపిస్తూ ఇండియాలో అడుగు పెట్టమని ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి చాలా సార్లు చెప్పింది. అయితే ఐసీసీ బంగ్లాదేశ్ కు మరోసారి ఆలోచించుకోమని అవకాశం ఇచ్చింది. బుధవారం (జనవరి 21) లోపు తమ సమాధానాన్ని చెప్పాల్సిందిగా డెడ్ లైన్ విధించింది. ఈ డెడ్ లైన్ విధించిన మాత్రానా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ మంగళవారం (జనవరి 20) ఖరాఖండిగా చెప్పారు. వరల్డ్ కప్ లో తమ స్థానాన్ని వేరే జట్టుతో రీప్లేస్ చేస్తారనే బెదిరింపు ఉన్నప్పటికీ బంగ్లాదేశ్ జట్టు ఇండియాకు వచ్చి క్రికెట్ ఆడమని నజ్రుల్ స్పష్టంగా చెప్పారు. నజ్రుల్ విలేకరులతో మాట్లాడుతూ..“భారత క్రికెట్ బోర్డు ఒత్తిడికి ఐసీసీకి తలొంచి మాపై ఒత్తిడి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుంది. షరతులు విధించడం ద్వారా మాపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే మేము ఆ షరతులను అంగీకరించము“. అని నజ్రుల్ అన్నారు. ఐసీసీ విధించిన గడువుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే ఉండడంతో నజ్రుల్ తమ నిర్ణయాన్ని ఖరాఖండిగా చెప్పుకొచ్చాడు.

ఒకవేళ ఇండియా రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తే టోర్నమెంట్ నుంచి తొలగించబడుతుంది. బంగ్లాదేశ్ స్థానంలో మరో జట్టు వరల్డ్ కప్ ఆడుతుంది. ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ జట్టు బంగ్లాదేశ్ స్థానంలో ఆడనుంది. భద్రతా సమస్యల వల్లే ఇండియాలో పర్యటించేందుకు తాము వెనకడుగు వేస్తున్నామని బంగ్లాదేశ్ బోర్డు ఇప్పటికే చాలాసార్లు తమ నిర్ణయాన్ని వెల్లడించింది. సాధ్యమైన పరిష్కారం కోసం మరోసారి ఐసీసీతో చర్చలు జరుపుతామని తెలిపింది. ఒక పక్క ఐసీసీ బంగ్లాదేశ్ భద్రతకు హామీ ఇచ్చినా ఆ దేశ క్రికెట్ బోర్డు ఇండియా రావడానికి సిద్ధంగా లేదు.టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# నాకు ఎలాంటి లిమిట్స్ లేవు.. ఐటెం సాంగ్స్ కు రెడీ!





సోషల్ మీడియా వాడకం పెరిగిన తర్వాత ఎవరికి నచ్చింది వాళ్లు రాసేసుకుంటున్నారు. ఎదుటి వారు రాసిన దాంట్లో ఎంత నిజముందనేది కూడా పట్టించుకోకుండా ఆ వార్తలను ప్రచారం చేస్తుంటారు మరికొందరు. ఇలానే రూమర్లు మొదలవుతాయి. అయితే ఈ రూమర్లు పబ్లిక్ లైఫ్ లో ఉండే సెలబ్రిటీలపై ఎక్కువగా వస్తుంటాయనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**మైసా షూటింగ్ లో రష్మిక బిజీ**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాపై కూడా ఇలాంటి వార్తలెన్నో వచ్చాయి. ఛలో సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమైన రష్మిక చాలా తక్కువ టైమ్ లోనే అగ్ర హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. గతేడాది కుబేర, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల్ని విపరీతంగా మెప్పించిన రష్మిక ప్రస్తుతం మైసా అనే సినిమాతో బిజీగా ఉన్నారు.

**అప్పట్నుంచి ఒకేలా పని చేస్తున్నా**

అయితే రష్మిక ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ తో మాత్రం రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటారు. రీసెంట్ గా ఓ చిట్ చాట్ లో ఫ్యాన్స్ ప్రశ్నలకు సమాధానాలిస్తూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పారు రష్మిక. తాను 2016 నుంచి ఇప్పటివరకు ఒకేలా పని చేస్తున్నానని, అన్ని భాషల్లో, అన్ని రకాల జానర్ల సినిమాల్లోనూ యాక్ట్ చేయాలనేదే తన కోరిక అని రష్మిక చెప్పుకొచ్చారు.

**డబ్బు కోసమే రూమర్లు క్రియేట్ చేస్తారు**

తనకు భాష పరంగా ఎలాంటి లిమిట్స్ లేవని, తాను నటినని, నటి పని ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, ఒక్కొక్కరికి ఒక్కో తరహా సినిమాలు నచ్చుతుంటాయని, అందుకే అందరినీ మెప్పించడానికి డిఫరెంట్ డిఫరెంట్ సినిమాలు చేయడానికి ట్రై చేస్తుంటానని ఆమె చెప్పారు. ఇక నెగిటివిటీ గురించి మాట్లాడుతూ, కొందరు కావాలని వ్యూస్ తో వచ్చే డబ్బు కోసం రూమర్లు క్రియేట్ చేస్తారని, మొదట్లో అవి విని చాలా బాధ పడ్డానని, తర్వాత వాటిని ఫేస్ చేయాలో నేర్చుకున్నానని, లైఫ్ లో జరిగిన ప్రతీ విషయం నుంచి ఏదొకటి నేర్చుకుంటూ ముందుకెళ్తున్నట్టు రష్మిక చెప్పారు.

**నేనేమీ హీరోని కాదు**

ఇండస్ట్రీలో అందరికంటే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్ తానేనని వస్తున్న వార్తలపై కూడా రష్మిక రియాక్ట్ అయ్యారు. అందరూ అంటున్నట్టు, అనుకుంటున్నట్టు ఆ వార్త నిజమైతే బావుంటుందని, తాను కూడా దాని కోసమే వెయిట్ చేస్తున్నానని, ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకోవడానికి తానేమీ హీరోని కాదని చెప్పిన రష్మిక, ఐటెం సాంగ్స్ చేయడానికి కూడా తాను సిద్దమేనని, కానీ ఆ సినిమాలో లీడ్ రోల్ కూడా తానే చేయాలని అప్పుడే స్పెషల్ సాంగ్స్ చేస్తానని రష్మిక చెప్పారు. కాకపోతే ఓ ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను లీడ్ రోల్ కాకపోయినా సరే వారి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి రెడీ అని, కానీ ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం తాను చెప్పనని రష్మిక వెల్లడించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com